W W W.EPAPER.MAHADAILY.COM
# మహా పత్రిక
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
10-5-2025





## జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

జర్నలిస్టుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఒక్కొక్కటి గా వాటి పరిష్కారానికి కృషి చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. 06



# 6 గ్యారెంటీలు కాదు 420 హామీలు

## మార్పు మాయమైంది .. ప్రజలు మోసపోయారు

- రేవంత్ రెడ్డి కి ఢిల్లీలో అపాయింట్‌మెంట్ కూడా లేదు!
- రైతుబంధు లేదు, రుణమాఫీ లేదు ..కేసీఆర్ కిట్లు ఎత్తేశారు!
- బీఆర్ఎస్‌దే ప్రజల కోసం పోరాట హక్కు
- శేషగిరిరావు విగ్రహావిష్కరణ సభలో కేటీఆర్ ఫైర్
- తల్లాడ మండలం మిట్టపల్లిలో బీఆర్ఎస్ శక్తి ప్రదర్శన
- కాంగ్రెస్ పాలనపై తీవ్ర విమర్శలు చేసిన కేటీఆర్

" మార్పు" అనే పదాన్ని నమ్మిన ప్రజలు మోసపోయారని.. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వ పరిపాలన దివాళా తీసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. రేవంత్ పాలనలో ధాన్యం కొనుగోలు జరగలేదని, రైతులకు ఒక్క పంటకైనా రైతుబంధు అందలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లా తల్లాడ మండలంలోని మిట్టపల్లి గ్రామం మంగళవారం రాజకీయ వేడి తారాస్థాయికి చేరింది. ఈ ఊరిలో స్థిరపడిన మహానుభావుడు, డిసీఎంఎస్ మాజీ చైర్మన్ రాయల శేషగిరిరావు విగ్రహాన్ని ఆవిష్కరించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు పెంచారు. "జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా పనికిరారేంటి?" అనే ప్రశ్నను వేసిన కేటీఆర్, ప్రజల దృష్టిని హామీల వైపు మళ్లించారు. "సీతారామ ప్రాజెక్ట్ ద్వారా కేసీఆర్ తీసుకొచ్చిన నీళ్ళతో తలస్నానం చేస్తూ ఆనందించిన వారు, అదే ప్రజలకు నీళ్లు అందించలేకపోయారు" అని ఎద్దేవా చేశారు. తల్లాడ - మహా

03



02

## జూన్ నాటికి కాలువల్లో పూర్తి నీటి ప్రవాహం

- సీతారామ ద్వారా సాగర్‌కు గోదావరి జలాలు
- కాలువల్లో పిల్లర్ కూలిన ప్రాంతం పర్యవేక్షణ
- చెరువుల నింపుదలకు ప్రణాళిక సిద్ధం
- తొట్టిపంపు-యతాలకుంట పనుల సమీక్ష.
- సస్యశ్యామలమైన ఉమ్మడి ఖమ్మం లక్ష్యం
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



## దేశద్రోహానికి తూటా సమాధానం

- రోహింగ్యాలపై రేవంత్ మౌనం ఎందుకు?
- పాక్ ప్రేరిత దాడులకు భారత్ పాఠం చెప్తుంది
- జమ్మూకాశ్మీర్‌లో అమాయకుల బలిపశువులు ఎవరి బాధ్యత?
- మీడియా సమావేశంలో భారతీయ జనతా పార్టీ
- నాయకులు, మెదక్ ఎంపీ రఘునందన్ రావు

09



07

## అప్రమత్తంగా ఉండాలి

భారత్-పాకిస్తాన్ దేశాల మధ్య నెలకొన్న యుద్ధ వాతావరణం నేపథ్యంలో పరిశ్రమల యాజమాన్యాలు మరియు భద్రతాధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. అశ్వాపురం భారజల ఉత్పత్తి కేంద్రం,సారపాక ఐటీసీ, కెటిపిఎస్, బిటిపిఎస్ మరియు నవ లిమిటెడ్ కంపెనీల భద్రతాధికారులు మరియు సంబంధిత పోలీసు అధికారులతో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు.



08

## పరిశ్రమలు భాగస్వామ్యం కావాలి

జిల్లా అభివృద్ధికి కేటాయించిన అన్ని రకాల నిధులను సద్వినియోగం చేసుకొని జిల్లా అభివృద్ధి సాధించాలని అన్నారు. జిల్లా లోని అన్ని పరిశ్రమలు వారు సి ఎస్ ఆర్ కింద ఎంత నిధులు మంజూరు చేస్తారో మే 15 లోపల నివేదికలు అందించాలని కలెక్టర్ అన్నారు.

FOLLOW: @ANNTELUGU
10-5-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

## భారత్ విజయం కోసం శాంతి హెూమం



**ఎర్రుపాలెం, మహా:** జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో భారత్ పాకిస్తాన్ యుద్ధ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో శుక్రవారం మహా శాంతి హెూమం ఆలయ ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి సైనికుల కుటుంబాలకు మనోధర్యం కలిగించాలని స్వామివారిని వేడుకుంటున్నారు. యుద్ధంలో భారత్ దేశం అఖండ విజయం సాధించాలని స్వామివారిని వేడుకున్నారు.

## శ్రీవెంకటేశ్వర స్వామి అభివృద్ధికి వితరణ



**కూసుమంచి, మే 9, మహా:** చిన్న తిరుపతిగా పేరుగాంచిన జీళ్ళచెరువు శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధికి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కూసుమంచి మండలం మునిగేపల్లి గ్రామానికి చెందిన రామా శ్రీనివాస్, వారి స్నేహితులు ప్రముఖ వ్యాపారవేత్తలు నాగండ్ల వెంకటేశ్వరరావు, బైరిశెట్టి రమేష్ కలిసి రూ. 2లక్షలను వితరణ చేశారు. దేవాలయ చైర్మన్ అంబాల వెంకటలక్ష్మి– లక్ష్మీనారాయణ, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు రామా శ్రీను ను కలిసి శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధికి సహకరించాలని కోరగా, వెంటనే స్పందించిన రామా శ్రీను, వారి మిత్రులు దేవాలయం అభివృద్ధికి సహకరిస్తామని హామినిచ్చారు. ఈ మేరకు రెండు రోజుల క్రితం దేవాలయంకు వచ్చిన రామా శ్రీనివాస్, వారి స్నేహితులు ఆలయం పరిధిలోని నాగేంద్ర స్వామి పుట్ట వద్ద అభివృద్ధి పనులు చేస్తామని హామినిచ్చారు. ఈ మేరకు శుక్రవారం దేవాలయం అవరణంలోని నాగేంద్ర స్వామి పుట్ట వద్ద స్లాబ్ నిర్మాణానికి, సమీప ప్రాంతం అభివృద్ధి పనులకు రామా శ్రీనివాస్, వారి స్నేహితులు నాగండ్ల వెంకటేశ్వర్లు, బైరిశెట్టి రమేష్ శంకుస్థాపన చేశారు. ముందుగా శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయంలో పూజలు చేయగా, చైర్మన్ భర్త లక్ష్మినారాయణ, దేవాలయం జూనియర్ అసిస్టెంట్ మురళీ వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్ర అంజయ్య, కొండా శ్రీనివాస్ రావు, ఆలయ డైరెక్టర్ బాలబోయిన శ్రీనివాస్, గ్రామస్థులు వేముల యాదగిరి, చిన్నపొంగు శ్రీను, అర్చకులు రాధాకృష్ణ చార్యులు తదితరులు పాల్గొన్నారు.



# జూన్ నాటికి కాలువల్లో పూర్తి నీటి ప్రవాహం

- సీతారామ ద్వారా సాగర్‌కు గోదావరి జలాలు
- కాలువల్లో పిల్లర్ కూలిన ప్రాంతం పర్యవేక్షణ
- చెరువుల నింపుదలకు ప్రణాళిక సిద్ధం
- తొట్టిపంపు-యతాలకుంట పనుల సమీక్ష.
- సస్యశ్యామలమైన ఉమ్మడి ఖమ్మం లక్ష్యం
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**భద్రాచలం/ సత్తుపల్లి మహా:** భద్రాచలం సీతారామ ప్రాజెక్టు తెలంగాణ పునరావాస భూభాగానికి జీవన నాడిగా మారే దిశగా పయనిస్తోంది. నదుల కలయికతో సుసంపన్నత కలిగించే సీతారామ కాలువలు జూన్ నాటికి పూర్తిగా నీటితో నిండబోతున్నాయని మం త్రి తుమ్మల నాగేశ్వ రరావు ప్రకటించడం పట్ల రై తాంగంలో కొత్త ఆశలు వెలి సాయి. రైతు పాలిట నూతన పునాదులుగా మారనున్న ఈ నీటి మార్గాలు, వర్షాధారిత వ్యవసాయం నుంచి వారిని వరద జలాల ఆధారిత సాగుకు తీసుకెళ్లే యత్నంగా మారాయి. గతంలో ఎదురైన సాంకేతిక సమస్యలు అధిగమించి, కాలువల పనులను వేగవంతం చేసి, సమయాను సారంగా సాగునీరు విడుదల చేయడం ద్వారా సమగ్ర వ్యవసా యాభివృద్ధికి మంత్రివర్గం సంకల్పంతో ముందుకు సాగు తోంది. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు క్రింద నిర్మితమవుతున్న ప్రధాన కాలువల్లో జూన్ నాటికి నీటిని విడుదల చేస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుక్రవారం స్పష్టం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం మధారం సమీపంలో 48.30 కిలోమీటర్ల వద్ద ఇటీవల కూలిన సూపర్ పాసేజ్ పిల్లర్ ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. కాలువల్లో పనులు ముమ్మరంగా సాగాలని అధికారులను ఆదేశించారు. “కాలువలు నిర్మాణం చివరి దశలో ఉన్నాయి. జూన్ నాటికి అన్ని పనులు పూర్తయి, సాగునీటి విడుదలకు సిద్ధంగా ఉండాలి” అని తుమ్మల అధికారులకు స్పష్టం చేశారు. ముఖ్యంగా గోదావరి నదికి నీటి ప్రవాహం వచ్చి చేరిన వెంటనే, సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగర్ కాలువలకు నీటిని విడుదల చేసే కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని చెప్పారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటెల్, అదనపు కలెక్టర్ విద్యా చందన, ఆర్డీవో మధుసూదన్, సీఈ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఈ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ప్యాకేజీ పనుల పర్యవేక్షణ:

**తదుపరి అంతరం మండలంలోని తొట్టిపంపు వద్ద ప్యాకేజ్ 9 పనులను పరిశీలించిన మంత్రి, యతాలకుంట ప్రాంతంలో పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. పనులు నిర్దిష్ట సమయంలో పూర్తవాలంటూ, ప్రజలకు నీటి లబ్ధి యథాశీఘ్రంగా అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు.**

### ప్రతి చెరువు నిండేలా ప్రణాళిక

**మంత్రివర్యులు పేర్కొన్నదేమంటేఈ వర్షాకాలంలో, కాలువల ద్వారా మండలాల్లోని చిన్న మరియు మధ్య తరహా చెరువులు నిండేటట్లు వ్యవస్థను రూపొందించామని తెలిపారు. ఇది రైతులకు ఖచ్చితంగా ఉపయోగ పడుతుందని, తాగునీటి అవసరాలు మరియు వ్యవసాయ అవసరాల కోసం నీటి కొరత ఉండకూడదన్నదే ప్రభుత్వ సంకల్పమని వెల్లడించారు.**

**సీ**తారామ ఎత్తిపోతల పథకం యాతాలకుంట టన్నెల్ పనులు 4 నెలల్లో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం సత్తుపల్లి మండలం యాతాలకుంటలో సీతారామ ప్రాజెక్టు క్రింద నిర్మిస్తున్న యాతలకుంట టన్నెల్ నిర్మాణ పనులను పరిశీలించి, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ లు ముజమ్మిల్ ఖాన్, జితేష్ వి. పాటిల్ లు, అశ్వారావుపేట, సత్తుపల్లి ఎమ్మెల్యే లు జారే ఆదినారాయణ, మట్టా రాగమయి లతో కలిసి, సంబంధిత అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా మెయిన్ కెనాల్, 3 పంప్ హౌస్ లు ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించుకున్నామని, రాజీవ్ లింక్ కెనాల్ ఏర్పాటు చేసుకొని రాబోయే వానాకాలం దుమ్ముగూడెం ఆనకట్టకు గోదావరి నీరు రాగానే వైరా ప్రాజెక్టుకు, పినపాక నియోజకవర్గం తుమ్మలపల్లి వద్ద మారేడుపాక ఎత్తిపోతల పథకం ప్రారంభించి 25 వేల ఎకరాల ఆయకట్టు, కొత్తగూడెం నియోజకవర్గంలో యూటిలు ఏర్పాటు చేసుకొని అన్ని చెరువులకు నీళ్ళు వదిలేటట్లు ఏర్పాటు చేయాలని అన్నారు. సత్తుపల్లి ట్రంక్ టన్నెల్ 1.8 కిలోమీటర్లకు గాను 1.2 కిలో మీటర్లు పూర్తయిందని, పెండింగ్ ఉన్న 600 మీటర్ల పనులు 4 నెలల్లో పూర్తి చేయాలని, అవసరమైతే మరో నిచ్చెన పెట్టుకోవాలని, అప్పటి లోపు అవసరమైన అక్విడెట్ లు, ఇతర నిర్మాణాలు పూర్తి చేయాలని అన్నారు. శాసనసభ్యులతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన భూ సేకరణ చేపట్టాలని అన్నారు. వానాకాలం పంట సమయంలో గోదావరి జలాలు రైతులకు ఉపయోగపడాలని, ప్రభుత్వం రాజీవ్ కెనాల్, యాతాలకుంటపై చేసిన ఖర్చు సద్వినియోగం కావాలని అన్నారు. ఖమ్మం, కొత్తగూడెం జిల్లాలు సస్యశ్యామలం కావాలనే ఆకాంక్షతో ఈ ప్రాజెక్టు చేపట్టామని, దీనిని పూర్తి చేయాలని అన్నారు.

**4 నెలల్లో యాతాలకుంట టన్నెల్ పూర్తి చేయాలి**

FOLLOW: @ANNTELUGU
10-5-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు





# 6 గ్యారెంటీలు కాదు 420 హామీలు

## మార్పు మాయమైంది .. ప్రజలు మోసపోయారు

- రేవంత్ రెడ్డి కి ఢిల్లీలో అపాయింట్‌మెంట్ కూడా లేదు!
- రైతుబంధు లేదు, రుణమాఫీ లేదు ..కేసీఆర్ కిట్లు ఎత్తేశారు!
- బీఆర్ఎస్‌దే ప్రజల కోసం పోరాట హక్కు
- శేషగిరిరావు విగ్రహావిష్కరణ సభలో కేటీఆర్ ఫైర్.
- తల్లాడ మండలం మిట్టపల్లిలో బీఆర్ఎస్ శక్తి ప్రదర్శన.
- కాంగ్రెస్ పాలనపై తీవ్ర విమర్శలు చేసిన కేటీఆర్.







**తల్లాడ - మహా:** " మార్పు" అనే పదాన్ని నమ్మిన ప్రజలు మోసపోయారని.. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వ పరిపాలన దివాళా తీసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. రేవంత్ పాలనలో ధాన్యం కొనుగోలు జరగలేదని, రైతులకు ఒక్క పంటకైనా రైతుబంధు అందలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లా తల్లాడ మండలంలోని మిట్టపల్లి గ్రామం మంగళవారం రాజకీయ వేడి తారాస్థాయికి చేరింది. ఈ ఊరిలో స్థిరపడిన మహానుభావుడు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ రాయల శేషగిరిరావు విగ్రహాన్ని ఆవిష్కరించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు పెంచారు. "జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా పనికిరారేంటి?" అనే ప్రశ్నను వేసిన కేటీఆర్, ప్రజల దృష్టిని హామీల వైపు మళ్లించారు. "సీతారామ ప్రాజెక్ట్ ద్వారా కేసీఆర్ తీసుకొచ్చిన నీళ్ళతో తలస్నానం చేస్తూ ఆనందించిన వారు, అదే ప్రజలకు నీళ్లు అందించలేకపోయారు" అని ఎద్దేవా చేశారు.



ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పైనా విరుచుకుపడ్డ కేటీఆర్ "ఒకవైపు అబద్ధపు అఫిడవిట్లు, మరోవైపు నోట్లు.. అన్నీ నమ్మకమైన హామీలుగా చెప్పారు. 100 రోజుల్లో చేస్తామని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చారు. ఇప్పటికీ ఏ ఒక్క హామీ నెరవేర్చలేదు" అన్నారు.

## చెప్పులు ఎత్తుకుపోతాడేమోనని అపాయింట్‌మెంట్ ఇవ్వడంలేదు

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని తీవ్రంగా మండిపడ్డారు. "రైతు రుణమాఫీ లేదు, షాదీ ముబారక్ లేదు, డబుల్ బెడ్రూమ్ ఇల్లు లేదు, కేసీఆర్ కిట్ ఎత్తేశారు" అని విపక్షంగా బలమైన విమర్శలు చేశారు. ఇక రేవంత్ రెడ్డి కి "ఢిల్లీకి వెళ్తే అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వడం లేదు. ఎందుకంటే దొంగను దొంగలాగే చూస్తారు కదా!" అని విరుచుకుపడ్డారు. "చెప్పులు ఎత్తుకుపోతాడేమోనని అపాయింట్‌మెంట్ ఇవ్వడంలేదు" అని వ్యాఖ్యానించి సభలో నవ్వులు పూయించారు. జూన్–జులైలో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయని సమాచారం ఉందని, ప్రతి ప్రజాప్రతినిధి ప్రజల్లో ఉండాలనే పిలుపు నిచ్చారు."బీఆర్ఎస్‌దే ప్రజల పార్టీ. ఢిల్లీ పార్టీలను నమ్మవద్దు. కేసీఆర్ చిలక్కి చెప్పినట్లు.. ఈ వారం మార్పేంటో ప్రజలే నిర్ణయించాలి" అన్నారు. ఇది మన ఇంటి పార్టీ. మన తెలంగాణ పార్టీ. ఇక్కడి ప్రజల శ్వాస, స్వరాన్ని అర్థం చేసుకునే పార్టీ బీఆర్ఎస్ మాత్రమే అని కేటీఆర్ ప్రజలకు గట్టిగా సందేశమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాత మధుసూదన్, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, కందాల ఉపేందర్ రెడ్డి, వనమా వెంకటేశ్వరరావు, నాయకులు కొండ బాల కోటేశ్వరరావు, లింగాల కమల రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌కి బీఆర్ఎస్ శ్రేణులు స్వాగతం

**తల్లాడ - మహా:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు ఖమ్మం జిల్లా తల్లాడ మండలం కొత్త మిట్టపల్లి పర్యటనకు వచ్చిన సందర్భంలో అపూర్వ స్వాగతం లభించింది.కొత్త మిట్టపల్లిలో శుక్రవారం జరిగిన డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ దివంగత రాయల వెంకట శేషగిరిరావు విగ్రహావిష్కరణ కార్యక్రమానికి కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కేటీఆర్ హైదరాబాద్ నుంచి హెలికాప్టర్ ద్వారా రేజెర్ల (అంజనాపురం)కు బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తదితర ప్రముఖులతో కలిసి చేరుకోగా పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యే, సత్తుపల్లి నియోజకవర్గ ఇంఛార్జీ సండ్ర వెంకటవీరయ్యల నాయకత్వాన గులాబీ శ్రేణులు, అభిమానులు శ్రేయోభిలాషులు ఘన స్వాగతం పలికారు.టాప్ లేని వాహనంలో కేటీఆర్, రవిచంద్ర,అజయ్ కుమార్,వెంకటవీరయ్య,మధు తదితరులు నిలబడి ఉండగా కళాకారులు ఒగ్గుడోలు వాయిస్తూ,లంబాడీ,గుస్సాడీ నృత్యాలతో,పూలవర్షం కురిపిస్తూ పెద్ద పెట్టున నినాదాలిస్తూ గులాబీ సైనికులు అపూర్వ స్వాగతం పలికారు.బీఆర్ఎస్ యువ నాయకులు పోట్రు ప్రవీణ్,దుగ్గిదేవర యుధిష్ఠిర్ తదితరులు కేటీఆర్, రవిచంద్ర,అజయ్ కుమార్,మధు, వెంకటవీరయ్యలను గజమాలతో గౌరవించారు. బీఆర్ఎస్ ప్రముఖులు మిట్టపల్లిలో రాయల శేషగిరిరావు విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాల వేసి, చిత్రపటానికి పూలుజల్లి ఘనంగా నివాళులర్పించారు. పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు పొట్టన పెట్టుకున్న అమాయకులైన పర్యాటకులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ బహిరంగ సభలో బీఆర్ఎస్ శ్రేణులు రెండు నిమిషాలు మౌనం పాటించారు.

## వీరమ్మకు నివాళులర్పించిన జర్నలిస్టులు

**కూసుమంచి, మే 9, మహా:** కూసుమంచి మండల కేంద్రంలోని ప్రముఖ వ్యాపారి బోనగిరి ఆంజనేయులు సతీమణి, ఆంధ్రజ్యోతి కూసుమంచి మండలం విలేకరి బోనగి నర్సింహారావు మాతృమూర్తి బోనగిరి వెంకట వీరమ్మ(70) అనారోగ్యంతో శుక్రవారం మరణించడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న కూసుమంచి మండల జర్నలిస్ట్ కమిటీ బాధ్యులు, జర్నలిస్టులు వారి ఇంటికి వెళ్లి వెంకట వీరమ్మ పార్థివదేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. వారి పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వారి కుమారులు వాసవి కిరాణం బోనగిరి రాజేంద్ర ప్రసాద్, ఆంధ్రజ్యోతి విలేఖరి బోనగిరి నరసింహారావును పరామర్శించి ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల జర్నలిస్ట్ కమిటీ బాధ్యులు పెండ్ర అంజయ్య, గరిణి నాగేశ్వరరావు, పందిరి వెంకట్ రెడ్డి, సారబుడ్ల గోవిందరెడ్డి, కొండా శ్రీనివాస్ రావు, జల్లెపల్లి శ్రీనివాస్, ఇరుగు శ్రీను, కొలికపొంగు సతీష్, మేడవరపు రాంబ్రహ్మం, వేముల జనార్ధన్, పోశం నాగార్జున పాల్గొన్నారు.



## అర్హులకు అందని సంక్షేమ ఫలాలు

**మహా భద్రాచలం:** అర్హులైన పేదలకు సంక్షేమ ఫలాలు అందడం లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు విమర్శించారు.భద్రాచలం పట్టణ సమస్యలు పరిష్కరించాలని సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వందలాది మంది ప్రజలు ఎండిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, పేదలకు సంక్షేమ పథకాలు అందడం లేదని,రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం చెందిందని అన్నారు. ఇందిరమ్మ కమిటీల పేరుతో రాజకీయ జోక్యం కారణంగా అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు రావడం లేదని అనర్హులకు ఇల్లు మంజూరు అవుతున్నాయని అన్నారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. సొంత స్థలం లేని పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి సంతోష్ కుమార్, డి సీతాలక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి ఉస్తేలా జ్యోతి, నకిరికంటి నాగరాజు, కుంజా శ్రీనివాస్, చుక్కా మాధవరావు, జీవనజ్యోతి,చాట్ల శ్రీనివాస్,ఎస్ భూపేంద్ర పాల్గొన్నారు





# బూత్ స్థాయిలో బీజేపీ పునర్నిర్మాణం

బలమైన బూత్ కమిటీలు విజయానికి మంత్రం

పోలింగ్ బూత్ కమిటీలపై దిశానిర్దేశం

బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి నల్లగట్టు ప్రవీణ్ కుమార్

**ఖమ్మం - మహా:** "పార్టీ విజయానికి బలమైన బూత్ కమిటీలే మూలస్తంభాలు. ప్రతి కార్యకర్త తానే నాయకుడన్న తత్వంతో బూత్ స్థాయిలో పనిచేయాలి. మండల స్థాయి కమిటీలు త్వరితగతిన పూర్తి చేసి, ప్రజల్లో పార్టీ ఉనికిని బలోపేతం చేయాలి అని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి నల్లగట్టు ప్రవీణ్ కుమార్.పిలుపునిచ్చారు.ఖమ్మం మూడో పట్టణ బీజేపీ కమిటీ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసేందుకు నిర్వహించిన "సంఘటన సంరచన" కార్యక్రమం శుక్రవారం రత్న గార్డెన్స్ వేదికగా ఘనంగా జరిగింది. పట్టణ బీజేపీ అధ్యక్షురాలు దార్ల మల్లీశ్వరి నేతృత్వంలో జరిగిన ఈ సభకు ముఖ్య అతిథిగా మూడో పట్టణ ఇన్‌చార్జి నల్లగట్టు ప్రవీణ్ హాజరై పార్టీ కార్యకర్తలకు స్పష్టమైన కార్యాచరణ మార్గాలు వివరించారు.

### కట్టుబాటుతో పనిచేయాలి

పార్టీకి తలపెట్టిన లక్ష్యాలు సాధించాలంటే ప్రతి కార్యకర్త, ప్రతి శ్రేణి కట్టుబాటుతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాల్లో, వార్డుల్లో ప్రజలకు చేరువ కావాలంటే నియోజకవర్గ స్థాయి కాకుండా ఓటింగ్ బూత్ స్థాయిలో పార్టీ వ్యూహాలను అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిట్టల వెంకట నరసయ్య, కొనతం లక్ష్మీనారాయణ, అంకతి పాపారావు, ఈదుల వీరభద్రం, ఆర్.వి.ఎస్. యాదవ్, శాసనల సాయిరాం, దార్ల శంకర్, జంగిలి రమణా, గోనెల శివ, రేపాకుల సైదులు, డోనువాను దాస్, సాయిదాభాయి, కొమ్మ మధు, తురక శ్రీకాంత్, శీలం శ్రీకాంత్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



# ఫాసిజం, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలి

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్
- సీతారామ ప్రాజెక్టు సత్వరమే పూర్తి చేయాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

**ఖమ్మం - మహా:** ఫాసిజం, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు అన్నారు. శుక్రవారం ఖమ్మం సుందరయ్య భవన్ లో కళ్యాణం వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సిపిఎం జిల్లా కమిటీ సమావేశంలో సుదర్శన్‌రావు మాట్లాడుతూ ఫాసిజం సామ్రాజ్యవాద ధోరణులకు వ్యతిరేకంగా, శ్రామిక వర్గ పోరాటాలను ఉధృతం చేయాలని కోరారు. హిట్లర్ ఫాసిజాన్ని 1945 మే 9 సోవియట్ యూనియన్ ఎర్రసైన్యం ఓడిరచింది అని అన్నారు. ఫాసిజం మానవాళికి అత్యంత ప్రమాదకరం అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు సత్వరమే పూర్తి చేసి పాలేరు రిజర్వాయర్ కి అనుసంధానం చేయాలని డిమాండ్ చేశారు. సీతారామ ప్రాజెక్ట్ కెనాల్ పూర్తి చేయకుండానే ఖమ్మం జిల్లాలో సాగర్ ఆయకట్టు పరిధిలో గోదావరి జలాలు అందించామని మంత్రులు ప్రచారం చేస్తున్నారని, సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయుటకు మరో 19 వేల కోట్ల రూపాయల మేరకు అవసరం అని ప్రభుత్వం ప్రకటించి బడ్జెట్లో కేవలం ఆరు వందల కోట్ల రూపాయలు కేటాయించారని అన్నారు. ఖమ్మం జిల్లాలో రుణమాఫీ నలభై శాతం రైతులకు చేయ లేదన్నారు. అకాల వర్షాలతో నష్టపోయిన ధాన్యం, పండ్ల తోటల రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో ఏలాంటి రాజకీయ జోక్యం లేకుండా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అందించాలని కోరారు. మే 19న దక్షిణ భారత కమ్యూనిస్ట్ ఉద్యమ నిర్మాత అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సభలు జిల్లా వ్యాప్తంగా నిర్వహించాలని కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాచర్ల భారతి, బొంతు రాంబాబు, వై.విక్రమ్, భూక్యా వీర భద్రం, మాదినేని రమేష్, ఎర్రా శ్రీనివాసరావుతో పాటు జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# కూసుమంచి టూ బోర్డర్





**కూసుమంచి, మే 9, మహా:** కూసుమంచి మండలంలోని మారుమూల తండాకు చెందిన ఇద్దరు జవాన్లు.. కొద్ది రోజుల క్రితం సెలవుపై ఇంటికి వచ్చారు.. కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా ఉంటున్న సమయంలో పహల్గాం ఘటన నేపథ్యంలో పాకిస్థాన్ తో జరుగుతున్న యుద్ధ వాతావరణం ఫలితంగా ఆర్మీ చీఫ్ నుంచి వెంటనే తిరిగి రావాలని పిలుపు వచ్చింది.. ఉన్నఫళంగా ఇద్దరు జవాన్లు దేశ రక్షణ కోసం బోర్డర్ కు బయలు దేరారు. ఈ విషయం తెలుసుకున్న స్థానికులు సరిహద్దు కు వెళ్తున్న ఇద్దరు సైనికులకు ఆల్ ది బెస్ట్ చెబుతూ విజయంతో తిరిగి రావాలని ఘనంగా సన్మానించారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే కూసుమంచి మండలం గోరీలపాడు తండకు చెందిన బానోతు భాస్కర్, తేజావత రమేష్ లు భారత ఆర్మీ లో జవాన్లు గా పనిచేస్తున్నారు. నెల రోజులు సెలవు తీసుకొని ఇటీవలే కొద్ది రోజుల క్రితం గ్రామానికి వచ్చారు. నిన్నటి నుంచి జరుగుతున్న భారత్ పాకిస్తాన్ యుద్ధం వలన ఈ జవాన్లకు కేంద్ర ప్రభుత్వం సెలవును క్యాన్సిల్ చేసింది. నేడు ఉదయం వీరు తిరిగి తమ వీధిలో చేరటానికి బయలుదేరి వెళ్తున్నారు. ఇట్టి విషయాన్ని గమనించిన గోరీలపాడు తండా గ్రామవాసులు ఆ ఇద్దరు జవాన్లకు పాఠశాల ఆవరణంలో వాళ్లకు శాలువతో సన్మానం చేసి ధైర్యం చెప్పారు. ఆల్ ది బెస్ట్ చెబుతూ విజయంతో తిరిగి రావాలని ఆశీర్వదించారు. దేశ సేవ కోసం వెళ్తున్న మీరు పాకిస్థాన్ తో యుద్ధంలో విజయం సాధించి, మువ్వెన్నల జెండాను రెపరెపలాడించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ భారత భూమిని రక్షణ కల్పించడంలో మన గ్రామం నుంచి మీరు వెళ్ళటం మాకు చాలా గర్వకారణంగా ఉన్నదని అన్నారు. దేశాన్ని కాపాడటానికి మీ సహశక్తులుగా కృషి చేసే ధైర్యంగా ముందుకు సాగాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గోరీలపాడుత డపాడు గ్రామపంచాయతీ అభివృద్ధి సహకార సంఘం చైర్మన్ బాణోత్ బాసునాయక్, అధ్యక్షులు తేజావత్ రామకోటి, ప్రధాన కార్యదర్శి బానోత్ కోటేశ్వరరావు, గ్రామ పెద్దలు బాబు నాయక్, లచ్చిరెడ్డి నాయక్, శ్రీను నాయక్,రవిరాథోడ్, జీవన్ నాయక్,బాబు, కుమార్, గుట్ట,రవి, ఉద్యోగ సంఘాల నాయకులు తేజావత్ భాస్కర్, మల్ల, వెంకన్న, ఉపేందర్, వెలుగుశ్రీను, విజయ్, ఇందిరా మరియు గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగినది.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

## సిఐటియు జిల్లా కార్యదర్శి ఏజే రమేష్

**మణుగూరు, మహా:** మే 20 న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఏజే రమేశ్ పిలుపునిచ్చారు. శుక్రవారం మణుగూరు మండలం సి ఈ టి యు సదస్సులో ఆయన మాట్లాడుతూ.. మే 20 న కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా సమ్మెకు పిలుపునిచ్చారు. కేంద్రంలోని బిజెపి ఎన్డీఏ ప్రభుత్వం ప్రజా వ్యతిరేకమైన విధానాలను అవలంబిస్తున్నది ప్రజలను మత ముసుగులో ముంచి ప్రజలపై అధిక భారాలు మోపుతున్నదని విమర్శించారు. కార్మికులు అనేక సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాచి పెట్టుబడిదారులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చిందని వెంటనే లేబర్ కోడులను విరమించుకోవాలని లేనిచో ప్రభుత్వము ప్రజా అగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు. అదేవిధంగా వ్యవసాయం ఈరోజు దేశంలో తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని నేడు యువత నష్టాల్లో ఉన్న వ్యవసాయం చేయడానికి ముందుకు రావడంలేదని అన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసులకు అనుగుణంగా వ్యవసాయ రంగంలో సంస్కరణలు తీసుకొచ్చి వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర చట్టం పార్లమెంట్లో చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గ్రామీణ పేదలను ఎంతో కొంత ఆదుకుంటున్న ఉపాధి హామీ చట్టానికి రోజురోజుకు నిధులు కోత పెడుతూ పని దినాలు తగ్గిస్తున్నదని దీనివలన గ్రామీణ పేదల ఆదాయాలలో కోతపడుతుందని అన్నారు. అందువలన ఈ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ చేస్తున్న మే 20 సార్వత్రిక సమ్మెను పారిశ్రామిక కార్మికులు అసంఘటిత కార్మికులు రైతాంగము వ్యవసాయ కూలీలు సమస్త పేద ప్రజానీకం పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు సత్ర పల్లి సాంబశివరావు, రంగా మిడ్ డే మిల్స్ నాయకురాలు శైలజ, పద్మ, అరుణ,మున్సిపాలిటీ నాయకులు సురేష్. హేమంతరావు,పాయం సూరయ్య ,కారం రమణ, కారం నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీలో చేరిన బాలయోగి



**మహా భద్రాచలం:** భద్రాచలం పట్టణానికి చెందిన జర్నలిస్ట్ తోటమల్ల బాలయోగి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆయనతోపాటు భద్రాచలానికి చెందిన కుంచాల సదానందం, బచ్చు శ్రీనివాస్, శ్రీరంగం భార్గవ్, కొనకల్ల వేణుగోపాల్, న్యాయవాదులు రామాంస, మల్ల సత్యనారాయణలతో పాటు సుమారు 20 మంది సత్తుపల్లి నియోజకవర్గం మిట్టపల్లి గ్రామంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత రావులపల్లి రాంప్రసాద్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో వీరు పార్టీలో చేరారు. పార్టీ కండువా కప్పి కేటీఆర్ పార్టీలోకి ఆహ్వానించారు.

## సైన్యానికి మద్దతుగా చర్లలో సంఘీభావ ర్యాలీ



చర్ల,మహా: భారతీయ సైన్యానికి సంఘీభావంగా శుక్రవారం రాత్రి చర్లలో సనాతన హిందూ ధర్మ సంరక్షిత సమితి ఆధ్వర్యంలో భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. రైస్ పేటలోని అభయాంజనేయ స్వామి వారి ఆలయం వద్ద నుండి ప్రారంభమైన ర్యాలీ బస్టాండ్ సెంటర్, గాంధిబొమ్మ సెంటర్, రఘుధియేటర్, పోలీస్ స్టేషన్, రాహుల్ విజ్ఞాన్ పాఠశాల, వెంకటలక్ష్మి ధియేటర్ మీదుగా అంబేద్కర్ సెంటర్ వరకు సాగింది. ఈ సందర్భంగా భారత్ మాతాకు జై, జై జవాన్ అంటూ నినాదాలు చేసారు. పాకిస్థాన్ కు వ్యతిరేకంగా నినాదాలు చేసారు. యుద్ధంలో అమరులైన సైనికులు, పౌరులకు నివాళి అర్పిస్తూ మౌనం పాటించారు.

## ఆరోగ్య కేంద్రం ప్రజలకు పూర్తి భరోసా ఇవ్వాలి



కల్లూరు, మహా: రాష్ట్ర ప్రభుత్వం వైద్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం కల్లూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ హోమియో వైద్యశాల, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని ఫార్మసీ, ప్రాథమిక పరీక్ష గది, ఎక్స్ రే, ఆసుపత్రిలో మందుల నిల్వలు, సాధారణ ప్రాథమిక వైద్య సేవలు, గర్భిణీ మహిళలకు అందుతున్న సేవలు, ఆసుపత్రి నిర్వహణ, ప్రజలకు అందించనున్న చికిత్సలు, క్యాజువాలిటీ, ఓపీ సేవలు, ల్యాబ్ లో నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు, చిన్నారులకు ఇచ్చే వ్యాధి నిరోధక టీకాల స్టాక్, వివిధ రకాల ఔషధ వివరాలను కలెక్టర్ పరిశీలించారు. గర్భిణులకు అందించు వైద్య సేవలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు సూచనలు అందించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో రికార్డుల నిర్వహణ పకడ్బందీగా ఉండాలని అన్నారు. ఆసుపత్రిలో జరుగుతున్న ప్రసవాల గురించి వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. 30 పడకల ఆసుపత్రిలోని క్యాజువాటీ లో నేరుగా రోగులతో మాట్లాడి, వారికి అందుతున్న వైద్య సేవలు గురించి కలెక్టర్ ఆరా తీశారు.

## నూతన వధువరులను ఆశ్వీరదించిన దయాకర్ రెడ్డి



నేలకొండపల్లి మే 09 మహా: రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి శుక్రవారం మండలంలో పర్యటించారు. నేలకొండపల్లి సొసైటీ చైర్మన్ కోటి సైదారెడ్డి కూతురు శివరంజని వివాహం సందర్భంగా కోనాయిగూడెంలోని నివాసం కు వెళ్లి అశీర్వదించారు. అనంతరం' చెన్నారం లో జరిగిన వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజిని, జిల్లా నాయకులు కోడాలి గోవిందరావు,, బచ్చలకూరి నాగరాజు, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓ ఆర్ ఎస్ ప్యాకెట్స్ పంపిణీ



మహా భద్రాచలం: భద్రాచలం పట్టణ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నందు శుక్రవారం ట్రాఫిక్ సిబ్బందికి కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ తరపున ఓ ఆర్ ఎస్ ప్యాకెట్స్ పంపిణీ చేశారు.ఎండాకాలంలో వడగాలులు నుండి దప్పిక నుండి రక్షణ కొరకు ఓ ఆర్ ఎస్ పౌడర్ ప్యాకెట్స్ పంపిణీ చేసినట్లు సోమశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఔషధ తనిఖీ అధికారి సంపత్ కుమార్, ట్రాఫిక్ ఎస్ఐ తిరుపతి, పట్టణ కెమిస్ట్ సభ్యులు పాల్గొన్నారు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లకు రత్న ఫార్మా నాగబాబు సహకారం అందించారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

### త్వరలో అక్రెడిటేషన్లు, ప్రొఫెషనల్ కమిటీల ఏర్పాటు

### టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందానికి మంత్రి పొంగులేటి హామీ



హైద్రాబాద్ - మహా: జర్నలిస్టుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఒక్కొక్కటిగా వాటి పరిష్కారానికి కృషి చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. శుక్రవారం నాడు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కే. విరాహత్ అలీ, కే. రాంనారాయణల నేతృత్వంలో యూనియన్ ప్రతినిధి బృందం మంత్రి శ్రీనివాస్ రెడ్డితో సచివాలయంలోని ఆయన ఛాంబర్ లో సమావేశమై జర్నలిస్టుల వివిధ సమస్యలపై చర్చించింది. ఎన్నికల సమయంలో, కాంగ్రెస్ మేనిఫెస్టోలో జర్నలిస్టుల సంక్షేమాన్ని పొందుపర్చడంతో జర్నలిస్టులు ఎంతో హర్షించారని, అయితే ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర అవుతున్నా ఇంకా ఏ ఒక్క సమస్యకు పరిష్కారం దక్కకపోవడంతో జర్నలిస్టుల్లో నిరాశ చోటుచేసుకుందని విరాహత్, రాంనారాయణలు ఆవేదన వ్యక్తం చేశారు. అక్రెడిటేషన్ల నియమావళి రూపకల్పనా కోసం ప్రభుత్వం కమిటీ వేసిందని, ఆ కమిటీ నివేదిక సమర్పించి నెల రోజులు గడుస్తున్నా ఇంకా జీవో జారీ కాలేదన్నారు. గత ప్రభుత్వం జారీ చేసిన అక్రెడిటేషన్లను ఏడాదిన్నర కాలంగా జర్నలిస్టులు రెన్యూవల్ చేసుకుంటున్న పరిస్థితి నెలకొందన్నారు. వెంటనే కొత్త అక్రెడిటేషన్లు జారీ చేసేందుకు చర్యలు చేపట్టాలని వారు కోరారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలకు వ్యతిరేకంగా ఇటీవల సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు కేవలం అర్బన్ ప్రాంతాల్లో సొసైటీల వరకే వర్తిస్తుందని, గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు కాదని వారు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. జర్నలిస్టులు తమ విధులను స్వేచ్ఛగా నిర్వర్తించేందుకు గాను వారికి రక్షణ కల్పించేందుకు, సామాజిక సేవలో నిమగ్నమైన జర్నలిస్టుల సంక్షేమం కోసం ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ప్రభుత్వాలు అనేక జీవో లు జారీ చేసి ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేశాయని, గత పదేళ్లుగా వాటిని నిర్వీర్యం చేసారని వారు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. జర్నలిస్టులపై దాడుల నిరోధక హైపవర్ కమిటీ, వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ ఫండ్ కమిటీ, వేజ్ బోర్డు సిఫారసులను పర్యవేక్షించే త్రైపాక్షిక కమిటీని ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. చిన్న, మధ్యతరగతి పత్రికల బిల్లులు పెండింగులో ఉండడం, అప్ గ్రేడేషన్ ప్రక్రియ జరగక పోవడంతో వాటి నిర్వాహకులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలం మునగనూరు గ్రామ శివారులో ఎల్.బి.నగర్ జర్నలిస్టులకు ఏడాదిన్నర క్రితం ఇంటి స్థలాలు కేటాయించగా వారు ఇండ్లను సైతం నిర్మించుకున్నారని, అయితే ఆ స్థలాలను ఖాళీ చేయాలని గత కొన్ని రోజుల నుండి రెవెన్యూ అధికారులు లబ్దిదారులను మానసిక ఆందోళనకు గురిచేస్తున్నారని, వెంటనే ఈ సమస్యకు పరిష్కారం చూపాలని వారు మంత్రిని కోరారు. టీయూడబ్ల్యూజే విన్నవించిన ఆయా సమస్యలపై సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీనివాస్ రెడ్డి, త్వరలోనే వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామని భరోసా ఇచ్చారు. మంత్రిని కలిసిన ప్రతినిధి బృందంలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శులు కే. శ్రీకాంత్ రెడ్డి, జి. మధు గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ. రాజేష్, రాష్ట్ర చిన్న, మధ్యతరగతి పత్రికల సంఘం అధ్యక్షులు యూసుఫ్ బాబు, రాష్ట్ర నాయకులు మాతంగి దాస్, హెచ్.యూ.జే అధ్యక్షులు శిగా శంకర్ గౌడ్ లు పాల్గొన్నారు.

# తలసేమియా వ్యాధిని అరికట్టండి




మహా భద్రాచలం: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భద్రాచలం వారి ఆధ్వర్యంలో శుక్రవారం తలసేమియా వ్యాధి రక్త హీనతతో బాధపడుతున్న పలువురు రోగులకు ఉచితంగా పండ్లు, నూతన దుస్తులు అందించారు. ఈ సందర్భంగా డా.ఎస్.ఎల్.కాంతారావు మాట్లాడుతూ, తలసేమియా వ్యాధి తీవ్రమైన రక్తహీనత పుట్టుకతో జీన్స్ ద్వారా తల్లిదండ్రుల నుండి పిల్లలకు సంక్రమిస్తుందని, సంవత్సరానికి మన దేశంలో 15వేల మంది తలసేమియా రక్తహీనత వ్యాధితో పుట్టుతున్నారని అన్నారు. తలసేమియా వ్యాధితో బాధపతున్న వారికి ప్రతి 21 రోజులకు రక్తం ఎక్కించాల్సిన అవసరం ఉందని, ప్రజలందరూ రక్తదానంలో స్వచ్ఛందంగా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎస్.ఎల్.కాంతారావు, డాక్టర్ ఎ.ఎస్.ఆర్.చంద్ర ప్రసాద్, వి. కామేశ్వరరావు, జి.రాజారెడ్డి, వై. సూర్యనారాయణ, పల్లంటి దేశప్ప, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అప్రమత్తంగా ఉండాలి



**భద్రాద్రి కొత్తగూడెం, మే 8 (మహా):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జిల్లాలోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పరిశ్రమల భద్రతాధికారులతో శుక్రవారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. భారత్-పాకిస్తాన్ దేశాల మధ్య నెలకొన్న యుద్ధ వాతావరణం నేపథ్యంలో పరిశ్రమల యాజమాన్యాలు మరియు భద్రతాధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. అశ్వాపురం భారజల ఉత్పత్తి కేంద్రం,సారపాక ఐటిసీ, కెటిపిఎస్, బిటిపిఎస్ మరియు నవ లిమిటెడ్ కంపెనీల భద్రతాధికారులు మరియు సంబంధిత పోలీసు అధికారులతో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయా పరిశ్రమలు, కంపెనీలలో ప్రస్తుత భద్రతా ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. భారత ప్రభుత్వం ఎప్పటికప్పుడు విడుదల చేస్తున్న నియమ నిబంధనలను పాటిస్తూ దానికనుగుణంగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసుకోవాలని సూచించారు. అలారం సిస్టమ్ విధానాన్ని తమ కంపెనీల ఉద్యోగులకు, వారి కుటుంబాలకు మరియు చుట్టుప్రక్కల ప్రాంతాల వారికి అర్థమయ్యే విధంగా ప్రాక్టీస్ చేయాలని తెలిపారు.తమ ప్రాంతాల్లోని ప్రతి ప్రదేశంలో సీసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.పరిశ్రమల,కంపెనీల ప్రధాన ప్రవేశ ద్వారాల వద్ద ఇతర వ్యక్తులు లోనికి ప్రవేశించకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.అదేవిధంగా దొంగతనాలు జరగకుండా తమ వంతు నిఘా ఏర్పాటు చేసుకుని పోలీస్ వారికి సహకరించాలని కోరారు.తమ తమ పరిసర ప్రాంతాలలో ఎవరైనా అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని సూచించారు.నిషేదిత మావోయిస్టుల కార్యకలాపాల పట్ల కూడా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులకు సూచించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లాలోని పరిశ్రమలు,కంపెనీల వద్ద గస్తీని ముమ్మరం చేయాలని సూచించారు.అత్యవసర సమయంలో ప్రజలు పాటించాల్సిన విషయాలపై అవగాహన కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో భారజల కేంద్రం కమాండెంట్ అమిత్ కుమార్, మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి, పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,సీఐలు వెంకటేశ్వర్లు,అశోక్ రెడ్డి,ఐటిసీ సెక్యూరిటీ ఆఫీసర్ మనీష్ శర్మ, కె టి పి ఎస్ అసిస్టెంట్ కమాండెంట్ చంద్రశేఖర్, బి టి పి ఎస్ అసిస్టెంట్ కమాండెంట్ తిరుపతి మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## భారత్ బంద్‌ను విజయవంతం చేయండి



**నేలకొండపల్లి మే 09 మహా:** ఈ నెల 20 న జరిగే భారత్ బంద్ ను విజయవంతం చేయాలని సీటు జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు కోరారు. మండలం లోని రాజేశ్వరపురం వద్ద నున్న మధుకాన్ షుగర్ ఫ్యాక్టరీ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ కోటయ్య కు శుక్రవారం సమ్మె నోటీసు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... కార్మికులు అనేక పోరాటలతో సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్రం రద్దు చేసిందని అన్నారు. కేవలం నాలుగు చట్టాలను అమలు చేసేందుకు కేంద్రం ప్రయత్నిస్తుందని అన్నారు. కార్మిక హక్కులను కాపాడేందుకు ఈనెల 20 న కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపట్టనున్న భారత్ బంద్కు సహకరించాలని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రవేటీకరణ ఆపాలని డిమాండ్ చేశారు. నిత్యవసర వస్తువుల ధరలు పెరుగుదలను నియంత్రించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రచ్చా నరసింహారావు, రాసాల నవీన్, వాసంశెట్టి నర్సయ్య పాల్గొన్నారు.

## పత్రికా స్వేచ్ఛపై దాడులు దారుణం



**నేలకొండపల్లి మే 09 మహా:** పత్రికా స్వేచ్ఛ పై దాడులు చేయటం దారుణమని టీయూడబ్ల్యుజె (ఐజెయు) జిల్లా సహాయ కార్యదర్శి పోలంపల్లి నాగేశ్వరరావు పేర్కొన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు...సాక్షి ఎడిటర్ ధనుంజ‌య‌రెడ్డి ఇంటి పై పోలీసులు దౌర్జన్యంగా ప్రవేశించి గంటల తరబడి ఇబ్బందులకు గురి చేయటాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వం కు ప్రజల కు మధ్య వారధిలా పని చేస్తున్న మీడియా పై దాడులకు పురిగొల్పటం సిగ్గుచేటు అన్నారు. ఎడిటర్ అనే గౌరవం లేకుండా నిబంధనలకు విరుద్ధంగా పోలీసులు వ్యవహరించిన తీరు ఆక్షేపణీయం అన్నారు. ప్రశ్నించే గొంతుకలను నొక్కాలని చూస్తే తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ఎడిటర్ ధనుంజ‌య‌రెడ్డి పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఏపీ ప్రభుత్వం తీరు మారాలని సూచించారు. ఈ విలేకర్ల సమావేశంలో జర్నలిస్టులు ఎస్. నరసింహారావు, గంజికుంట్ల వెంకన్న, గొలుసు ఆంజనేయులు, మల్లేల ఉపేందర్, పెంటమళ్ల కోటయ్య, వడ్లమూడి వెంకటేశ్వర్లు, తేజావత్ గిరి, మల్లెబోయిన ఉపేందర్, రాంబాబు, అరుణ్కుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటసాయి నగర్‌లో ప్రారంభమైన గ్రామదేవతల ప్రతిష్ట

**కారేపల్లి, మహా:** కారేపల్లి మండలం శ్రీవెంకటసాయినగర్‌లో నూతనంగా గ్రామదేవతల ప్రతిష్టకు కాలనీ వాసులు పూనుకున్నారు. దానిలో భాగంగా శుక్రవారం పూజలను వేదపండితులు ప్రారంభించారు. కాలనీ వాసులతో సామూహిక కుంకుమార్చనలు, హెూమాలు జరిపారు. కాలనీలో బ‌ద్రాయి(నాబిశీల), ముత్యాలతల్లి, శ్రీ అంజనేయ స్వామి వార్ల విగ్రహాలను ప్రతిష్టకు కమిటీ అధ్యక్షకార్యదర్శులు చందావత్ లక్ష్మన్, కల్తి భాస్కర్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు పూర్తి ఏర్పాట్లు చేశారు. ఈనెల 11వ తేదిన గ్రామదేవతలతో పాటు అంజవేయ స్వామి విగ్రహాలను ప్రతిష్ట జరపున్నట్లు తెలిపారు. 12వ తేదిన గ్రామదేవతలకు బోనాల సమర్పణ నిర్వహిస్తుమని కమిటీ తెలిపింది. కాలనీ వాసులు కులమతాలకు అతీతంగా ఐక్యంగా గ్రామదేవతల ప్రతిష్టకు చందాలు వేసుకోని నిర్వహించుకోవటంతో కాలనీ వాసులను ప్రతి ఒక్కరు అభినందిస్తున్నారు. ఈకార్యక్రమంలో కమిటీ సభ్యులు నగేశ్, రాంబాబు, రామారావు, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.





## పేదలకు ఉపాధిపై కోతలు

**కారేపల్లి, మహా:** వ్యవసాయ పనులు లేని సమయంలో పేదల జీవనానికి ఇబ్బంధులు ఉండవద్దని ఉద్దోశంతో వామపక్షాల నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం ఉపాధీ హామీ పధకాన్ని తీసుకవచ్చి పేదల జీవితాల్లో వెలుగునింపిందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండెబోయిన నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం కారేపల్లి మండలంలోని ఉపాధీ పనుల వద్దకు సార్వత్రిక సమ్మెపై వ్యవసాయకార్మిక సంఘం ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ పేదలకు ఎంతో ఉపయోగమైన ఉపాధీ పధకంకు ఏడాదికేడాది కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిధులతో కోత విధిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వానికి పేదల కంటే బడా కార్పొరేట్ సంస్థలే ముఖ్యంగా ఆ సంస్థలకు ప్రజల సొమ్మును దోచి పెడుతున్నాయని విమర్శించారు. కార్మికుల హక్కులు కాలరాయటం, రైతులకు గిట్టుబాటు ధర రాకుండా నల్లచట్టాలు చేయటం వంటివి చేస్తున్న కేంద్రంపై పోరాటాలతో ఒత్తిడితెద్దామన్నారు. దీనిలో భాగంగా ఈనెల 20న అన్ని కార్మిక, కర్షక, రైతు, ఉద్యోగ సంఘాలు తలపెట్టిన సార్వత్రిక సమ్మెలో భాగస్వాముల్కై గ్రామీణ బంద్‌ను పాటిద్దామన్నారు. ఈకార్యక్రమంలో రమేష్, మల్లమ్మ, వెంకటమ్మ, హరికిషన్ తదితరులు పాల్గొన్నారు.

## హైవేపైకి వచ్చేటప్పుడు తీసుకునే జాగ్రత్తలపై అవగాహన



**కూసుమంచి, మే 9, మహా:** కూసుమంచి మండలం నాయకన్ గూడెం గ్రామంలో నేషనల్ హైవే పైకి వచ్చే ప్రయాణికులు, రోడ్డు దాటుతున్న ప్రజలు ప్రమాదాల పట్ల అవగాహన కల్గి ఉండాలని కూసుమంచి శిక్షణ ఎస్ఐ దివ్య ప్రజలకు సూచించారు. శుక్రవారం నాయకన్ గూడెం రైతు వేదిక వద్ద రైతులతో అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ట్రైనింగ్ ఎస్సై దివ్య మాట్లాడుతూ నేషనల్ హైవే లో వాహనాలు వేగంగా వెళ్తుంటాయని, ప్రజలు తొందరపడి హైవే దాటేందుకు ప్రయత్నం చేయొద్దన్నారు. అలాగే హైవే పైకి గేదేలు, ఆవులు, జీవాలు ఎక్కువ వస్తుంటాయని, ముఖ్యంగా గేదేలు రోడ్డు పైకి రావడం, నల్లగా ఉండటంతో రాత్రి వెళ్ళలో కనిపించకుండా ఉండటం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. అందువల్ల గేదేలకు రేడియం స్టిక్కర్ లను అతికించాలని, కొమ్ములకు రేడియం స్టిక్కర్ లను అతికించాలని, లేదంటే కలర్స్ వేయాలని సూచించారు. గేదెలు, ఆవులు రోడ్డు పైకి రాకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్ బాలసుబ్రమణ్యం, రూట్ మేనేజర్ కొండలరావు, కార్తీక్, సతీష్ యాదవ్, వేణు, సురేష్ ,మధు రహదారి భద్రత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## రు.60 లక్షల విలువైన గంజాయి పట్టివేత



**మహా భద్రాచలం:** ఒరిస్సా, చతిస్గడ్ రాష్ట్రాల నుండి భద్రాచలం మీదుగా ఇతర ప్రాంతాలకు తరలి వెళ్తున్న నిషేధిత గంజాయి రవాణాపై ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు దృష్టి పెట్టారు. శుక్రవారం ఒక్క రోజే మూడు వేర్వేరు దాడులలో 60 లక్షల రూపాయల విలువైన 110 కేజీల గంజాయిని పట్టుకున్నారు. భద్రాచలం పట్టణంలోని గోదావరి ఇసుక ర్యాంప్ సమీపంలో అనుమానంగా వెళుతున్న కారును తనిఖీ చేయగా, అందులో అక్రమంగా తరలిస్తున్న 75 కేజీల గంజాయి పట్టుబడినట్లు ఎన్ఫోర్స్మెంట్ సీఐ రమేష్ తెలిపారు. ఒరిస్సా నుండి భద్రాచలం మీదుగా గంజాయిని కారులో రాజస్థాన్ తరలిస్తున్నారని పేర్కొన్నారు. పట్టుకున్న గంజాయి విలువ కారుతో కలిపి రు. 41 లక్షల విలువ ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కేసులో రాజస్థాన్ కు చెందిన అనిల్ కుమార్ శర్మ, ముఖేష్ కుమార్ దేవ్ లను అరెస్ట్ చేశారు. వీరికి పాల్వంచ పట్టణానికి చెందిన దుర్గా ప్రసాద్ అనే వ్యక్తి గంజాయి సరఫరా చేస్తున్నట్లు విచారణలోవెల్లడించారని ఆయన తెలిపారు. ఒరిస్సా మల్కనగిరి జిల్లా నుండి హైదరాబాద్ కు కారులో అక్రమంగా తరలిస్తున్న 29.5 కేజీల ఎండు గంజాయిని భద్రాచలం చెక్ పోస్ట్ దగ్గర పట్టుకున్నట్లు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ సీఐ రమేష్ పేర్కొన్నారు. గంజాయి విలువ రు. 14.5 లక్షల ఉంటుందని, ఈ కేసులో కడపకు చెందిన సాయి కృష్ణ, పవన్ రెడ్డి, హైదరాబాదుకు చెందిన శ్రీహరి అనే వ్యక్తులను అరెస్టు చేసినట్లు తెలిపారు. మరో సంఘటనలో ద్విచక్ర వాహనంపై 6 కేజీల గంజాయి తరలిస్తూ ఒక వ్యక్తి పట్టుబడ్డాడని వెల్లడించారు. మూడు వేర్వేరు సంఘటనలలో 110 కేజీల గంజాయిని, రెండు కార్లు, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకొని ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం జరిగిందని రమేష్ తెలిపారు.

## మావోయిస్టు పార్టీకి చెందిన 38 మంది లొంగుబాటు



**భద్రాద్రి కొత్తగూడెం, మే 9 (మహా):** నిషేదిత సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన (38) మంది సభ్యులు శుక్రవారం లొంగిపోయినట్లు జిల్లా ఎస్పీ బిరుదురాజు రోహిత్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు మరియు 81 బెటాలియన్ మరియు 141 బెటాలియన్ అధికారులు ఆదివాసీ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కొరకు నిర్వహిస్తున్న కార్యక్రమాలు మరియు "ఆపరేషన్ చేయూలో" కార్యక్రమం ద్వారా లొంగిపోయిన మావోయిస్టు సభ్యులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంమరియు తెలంగాణ పోలీసు శాఖ కల్పిస్తున్న సౌకర్యాల గురించి తెలుసుకుని, నక్సలిజాన్ని విడిచిపెట్టి ఇకపై తాము కూడా కుటుంబ సభ్యులతో కలిసి నిర్మలమైన జీవితం గడపాలని నిర్ణయించుకొని వివిధ క్యాడర్లలో పనిచేస్తున్న (38) , పార్టీ సభ్యులు 02, మిలిషియా సభ్యులు, -16, విసిఎంఎస్-07, కెఎంఎస్ -06, సిఎన్ఎం-03, జి ఆర్ డి ఎస్-04 లొంగిపోయినట్లు ఎస్పీ తెలిపారు.

## ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలని పూజలు

**కూసుమంచి మే 9, మహా:** భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ మరింత విజయవంతం కావాలని కోరుతూ శ్రీ శ్రీ శ్రీ ఘణపేశ్వరాలయం లో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాకిస్తాన్‌తో జరుగుతున్న యుద్ధంలో భారత దేశానికి విజయం లభించాలని, ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొన్న భారత త్రివిధ దళాలకు సంఘీభావం తెలియజేస్తూ ప్రత్యేక సంకల్పంతో ఘణపేశ్వరాలయం లోపూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...దేశ రక్షణ కోసం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలని భగవంతుడిని ప్రార్థించాం. సైనికులు సురక్షితంగా తిరిగి రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం అని తెలిపారు.





# అభివృద్ధిలో పరిశ్రమలు భాగస్వామ్యం కావాలి

**భద్రాద్రి కొత్తగూడెం, మే 9 (మహా):** జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు అన్ని పరిశ్రమలు సహకరించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరంలో జిల్లాలో ఎస్ సి ఎ, ఎ డి పి, డి ఎం ఎఫ్ టి, సి ఆర్ ఎస్, పి ఎం కె ఎస్ వై, ఆర్టికల్ 275, నాబార్డ్ మరియు టిజిఎఫ్డిసి నిధుల ద్వారా పురోగతిలో ఉన్న పనులు మరియు చేపట్టనున్న పనులపై జిల్లాలోని సింగరేణి, కే టి పి ఎస్, బి టి పి ఎస్, నవభారత్, ఐ టి సి, టీ జి ఎఫ్ డి సి పరిశ్రమల ప్రతినిధులు మరియు సంబంధిత శాఖల అధికారులతో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మరియు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందనతో కలిసి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి కేటాయించిన అన్ని రకాల నిధులను సద్వినియోగం చేసుకొని జిల్లా అభివృద్ధి సాధించాలని అన్నారు. జిల్లాలోని అన్ని పరిశ్రమలు వారు సి ఎస్ ఆర్ కింద ఎంత నిధులు మంజూరు చేస్తారో మే 15 లోపల నివేదికలు అందించాలని కలెక్టర్ అన్నారు. దీని ద్వారా జిల్లాలో ఎక్కడ అభివృద్ధి చేయాలి అనేది ప్రణాళికలు రూపొందించవచ్చని తెలిపారు. పరిశ్రమలు తమ చుట్టుపక్కల ప్రాంతాల అభివృద్ధికి సహకరించాలన్నారు. పరిశ్రమలు కేటాయించే సిఎస్ఆర్ నిధులను విద్య, వైద్యం, త్రాగునీరు మరియు అంగన్వాడీల అభివృద్ధికి కేటాయిస్తామని తెలిపారు. పరిశ్రమలు కేటాయించే సి ఎస్ ఆర్ నిధులు 20 శాతం స్థానిక అవసరాలకు 80 శాతం ఇతర అవసరాలకు కేటాయిస్తామన్నారు. సి ఎస్ ఆర్ కింద పరిశ్రమలు గత సంవత్సరంలో మంజూరు చేసిన నిధుల వివరాలు తెలియజేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో సిపిఓ సంజీవరావు, వైద్యశాఖ అధికారి భాస్కర్ నాయక్, పంచాయతీరాజ్ ఈ ఈ శ్రీనివాసరావు, ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశ్వరరావు, విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, మిషన్ భగీరథ ఈ ఈ లు తిరుమలేష్, నలిని, మరియు సింగరేణి, నవభారత్, కేటీపీఎస్, బి టి పి ఎస్, ఐ టి సి పరిశ్రమల ప్రతినిధులు మరియు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హ్యాపీ బర్త్డే టూ యు మారియా





**కూసుమంచి, మే 9, మహా:** హ్యాపీ బర్త్డే టూ యు మారియా అంటూ ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం కూసుమంచి గ్రామానికి చెందిన మారియాకు రాష్ట్ర రెవెన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మారియా కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్ సాదిక్ ఆలీ సారథ్యంలో శుక్రవారం హైదరాబాద్ లోని సచివాలయం లో రాష్ట్ర రెవెన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన చాంబర్లో కేక్ కట్ చేయించి బర్త్ డే విషెస్ తెలిపారు. మారియా రైఫిల్ శిక్షణలో భాగంగా అందుకు కావలసిన మౌలిక వసతులు, రైఫిల్ కొనుగోలు ఆర్థిక అంశాలకు చెందిన ఫైలును త్వరిత గతిన వేగవంతం చేసి ఆమె శిక్షణకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి పొంగులేటి సయ్యద్ సాదిక్ అలీతో కాసేపు ముచ్చటి%శీ%చారు.ఈ మేరకు రాజ్యాంగ పరిరక్షణ వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ, మారియా తండ్రి ఖదీర్, ఆర్ పి వి సంస్థ నాయకులు ఖలీమ్, మారియా సోదరుడు, ప్రముఖ పిస్తోల్ షూటర్ ఎహ్ సాన్, మంత్రి పొంగులేటికు కృతజ్ఞతలు తెలిపారు...

FOLLOW: @ANNTELUGU
10-5-2025
WWW.EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు





# దేశద్రోహానికి తూటా సమాధానం

- రోహింగ్యాలపై రేవంత్ మౌనం ఎందుకు?
- పాక్ ప్రేరిత దాడులకు భారత్ పాఠం చెప్తుంది
- జమ్మూకాశ్మీర్‌లో అమాయకుల బలిపశువులు ఎవరి బాధ్యత?
- మీడియా సమావేశంలో భారతీయ జనతా పార్టీ
- నాయకులు, మెదక్ ఎంపీ రఘునందన్ రావు

**ఖమ్మం, మే 9:మహా:** దేశ భద్రతను పటిష్టం చేయాలన్న సంకల్పంతో పాటు, దేశద్రోహ శక్తులపై కనికరంలేని పోరాటం కొనసాగించాల్సిన అవసరం ఉందని బీజేపీ నాయకులు, మెదక్ ఎంపీ యం రఘునందన్ రావు పేర్కొన్నారు. ఖమ్మంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, "మన సైన్యం స్పందిస్తే పాక్ అనే దేశం భూగర్భం చూసే స్థితికి చేరుతుంది. అయితే ఈ దేశంలోపలే దాగి దేశాన్ని చింపే శక్తులను పట్టించుకోని ప్రభుత్వం ఏ పని చేయగలదు?" అని ఆగ్రహంతో ప్రశ్నించారు.

### రోహింగ్యాలపై రేవంత్ మౌనం ఎందుకు?

తెలంగాణలోని రోహింగ్యా ముస్లింల పెంపుదలపై కేంద్రించబడింది. "మీ ప్రభుత్వం మదర్సాల్లో మౌలికవాద శక్తులను అడ్డుకోలేకపోతుంది. రోహింగ్యాలు, బంగ్లాదేశీ అక్రమ వలసదారులు పౌరసత్వాన్ని దుర్వినియోగం చేస్తూ దేశ భద్రతకు ముప్పుగా మారారు. ఓట్లు కోసమే మీ పార్టీ వీరి వద్దకి వంగుతుందా?" అని రేవంత్ రెడ్డిని రఘునందన్ నిలదీశారు. ఆయన తెలంగాణ ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేస్తూ, దేశవాళీ భద్రతను రాజకీయ లబ్ధికే తాకట్టు పెట్టారని అన్నారు.

### పాక్ ప్రేరిత దాడులకు భారత్ పాఠం చెప్తుంది

జమ్మూకాశ్మీర్‌లో పాక్ ప్రేరిత ఉగ్రదాడులు కలకలం రేపుతున్న నేపథ్యంలో, "మన దేశం యుద్ధం కోరుకోవడం లేదు... కానీ తలలు నలుగురి రక్తంతో తడిసినప్పుడు, భారత ఆత్మగౌరవం నిలబెట్టాల్సిన అవసరం ఉంది. మనకు ఓ ఇజ్రాయెల్ బుద్ధి అవసరం. ప్రతిదాడికి ప్రతిచర్యే సమాధానం," అంటూ ఆయన అన్నారు."మతంతో లేవని మానవత్వం చంపేస్తున్న దుర్మార్గులు ఈ దేశపు అంతర్యాన్ని గాయపరుస్తున్నారు. మతమంతా శాంతి కోసం... కానీ కొన్ని మతమౌలికవాద శక్తులు మతాన్ని హింసకు ఆయుధంగా మార్చాయి. అలాంటి పాశవిక శక్తులపై స్పందించకపోతే అది నైతికంగా దురాగతమే అవుతుంది," అని బండి రఘునందన్ వ్యాఖ్యానించారు.

### జమ్మూకాశ్మీర్‌లో అమాయకుల బలిపశువులు ఎవరి బాధ్యత?

"జమ్మూకాశ్మీర్‌లో భర్తలు భార్యల ముందు చనిపోతున్నారు. అమాయకులు ఉగ్రవాదానికి బలవుతున్నారు. ఇవన్నీ కేవలం వార్తలుగా చూస్తే ప్రభుత్వాల మానవత్వం ఎక్కడుందో చెప్పాలి. ఈ బాధ్యత ఎవరిది? కేంద్రం, రాష్ట్రాలు కలిసి ఉగ్రవాద శక్తులను నిశ్శేషంగా నిర్మూలించకపోతే దేశ భవిష్యత్ ప్రశ్నార్థకం అవుతుంది," అని రఘునందన్ హితవు పలికారు.

సైన్యం, పౌరులు, రాజ్యాంగం అన్నీ భారతీయుల గర్వానికి ప్రాతినిధ్యం వహిస్తే, వాటిని కించపరచే శక్తులపై గళమెత్తడం ఒక శ్రద్ధ గల పౌరుడి బాధ్యతగా రఘునందన్ స్పష్టం చేశారు. "దేశమాతకు తలవంచిన మనం, దేశద్రోహులకు తలదించకూడదు. భారత గౌరవాన్ని కాపాడుకోవడమే నా ధర్మం," అని స్పష్టమైన సందేశాన్ని ఇచ్చారు. ఈ సమావేశంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు తో పాటుగా రాష్ట్ర , జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## ఒకేసారి ఎన్నికలు జరిగితే

**ఖమ్మం - మహా:** దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు జరిగితే దేశ జీడీపీలో 2శాతం మేర ఖర్చు తగ్గుతుందని, తద్వారా దేశ ప్రజల సంక్షేమానికి, ఆకలి తీర్చడానికి అవకాశం దక్కుతుందని మెదక్ పార్లమెంటు సభ్యులు మాధవనేని రఘునందన్‌రావు అన్నారు. ఖమ్మం జిల్లాలోని హొటల్ కోణార్క్‌లో వన్ నేషన్%-%వన్ ఎలక్షన్ అనే అంశంపై భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా ఆద్వర్యంలో అవగాహన సదస్సు జరిగింది. భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సదస్సుకు రఘునందన్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వన్ నేషన్ వన్ ఎలక్షన్ మీద ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలు హాస్యాస్పదమని, ఒకేసారి ఎన్నికలు జరిగే ప్రభుత్వం కూలిపోతే ఎలా అని కొందరు.. గెలిచిన వారు చనిపోతే ఎలా అని మరికొందరు ప్రశ్నిస్తూ ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నారు తప్ప అందులో వాస్తవం ఎంత అనేది ప్రజలు గుర్తించాలని కోరారు. నియంతృత్వ శ్కలితో వ్యవహరిస్తున్న కాంగ్రెస్ అహింసను ప్రేరేపిస్తూ పబ్బం గడుపుతుందని, లెఫ్ట్ పార్టీలకు దేశ ప్రజలు ఇప్పటికే మంగళం పాడారని, తెలంగాణ వ్యాప్తంగా ఒక సీటుకి పరిమితం చేసి కమ్యూనిస్టులను లెఫ్ట్ చేశారని ఎద్దేవా చేశారు. ఇక రైట్‌వేలో ముందుకు పోతున్నది ఒక భారతీయ జనతా పార్టీ మాత్రమేనని, రాబోయే రోజుల్లో తెలంగాణ వ్యాప్తంగా బిజెపి జెండా రెపరెపలాడటం ఖాయమని జోస్యం చెప్పారు. ఇక మొన్న జరిగిన ఆపరేషన్ సిందూర్‌తో పాటు భారత ప్రభుత్వానికి మద్ధతు ఇస్తున్నామని ప్రగల్భాలు పలికే రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలోని మదర్సాల్లో తలదాచుకున్న పాక్ మద్ధతుదారులను, పాకిస్తాన్, బంగ్లాదేశ్ దేశాల నుండి అక్రమంగా తెలంగాణలో నివసిస్తున్న వారిని రాష్ట్ర పొలిమేరలు దాటించినప్పుడు మాత్రమే దేశానికి మద్ధతు ఇచ్చినవారవుతారని పేర్కొన్నారు. దేశంలో ఉగ్రవాదం పెల్లుబుకుతోందని, అహింసో పరమో ధర్మ అనే నినాదాన్ని ఒంటపట్టించుకున్న దేశ ప్రభుత్వం పొరుగు దేశాలు హింసకు ప్రేరేపిస్తే చూస్తూ ఊర్కోబోవని, మొన్న జరిగిన ఆపరేషన్ సిందూర్ అందుకు నిదర్శనమన్నారు. పహల్గాంలో పురుషుల బట్టలు తొలగించి నిర్ధారించుకొని మరీ మారణ హొమాన్ని సృష్టించిన ఉగ్రవాదులు, మహిళల సిందూరాన్ని తుడిచామని సంతోషించారని, దానికి ప్రతీకారంగా ఇద్దరు మహిళా అధికారుల నేతృత్వంలో ఆపరేషన్ సిందూర్‌ను ద్వారా 9 ఉగ్రవాద స్థావరాలపై తిరుగుబావుట ఎగురవేసి దేశ సత్తా చాటిన ఆర్మీకి అభినందనలు తెలిపారు. మీడియా సమావేశంలో నాయకులు దేవకి వాసుదేవరావు, సన్నీ ఉదయ ప్రతాప్, దొంగల సత్యనారాయణ, పుల్లారావు యాదవ్, తక్కెళ్ళపల్లి నరేందర్ రావు, డాక్టర్ శీలం పాపారావు, డాక్టర్ గోంగూర వెంకటేశ్వరావు, నున్న రవికుమార్, పెరుమాళ్ళపల్లి విజయరాజు, మందా సరస్వతి తదితరులు పాల్గొన్నారు.